శ్రీ [illegible]కల్యాణము

వేదాంతము

విషయసూచిక

——:o:——

శుద్ధపత్రిక.

[illegible] పేజీలో [illegible] పం - బంధువులు - బంధుః -

[illegible] పేజీలో [illegible] [illegible] [illegible] [illegible] పేజీగా [illegible].

ఆశౌచనిర్ణయదర్పణమ్.

శ్లో॥ కర్మ స్వనధికారిత్వ మస్పృశ్యత్వంచ దేహినాం।
యతః పాపాత్ప్రభవతి తదాశౌచ మితీర్యతే॥

అథునిక:- యద్వా-విహితకర్మాధికారవిరోధి దృష్టవిశేషః ఆశౌచ
మితి వ్యవస్థాపితవసేతు బంధకారః॥

తా॥ మనుష్యులకు వేదచోదితకర్మములు నాచరింప నర్హత లేకుండుటయు, మనుష్యులను ముట్టఁ గూడకుండుటయు, నేపాపములవలనఁ గలుగునో యాదియు నాశౌచ మనఁబడును.

ఆశౌచప్రమాణమ్

శ్లో॥ జాతౌ విప్రో దశాహేన ద్వాదశాహేన భూమిపః।
వైశ్యః పంచదశాహేన శూద్రో మాసేన శుద్ధ్యతి॥

కించ-షడశీతౌ-

శ్లో॥ బ్రాహ్మణక్షత్రవిట్ఛూద్రవర్ణానాం పూర్ణసూతకమ్।
దశాహం ద్వాదశాహంచ పక్షమాసావితిక్రమాత్॥

తా॥ బ్రాహ్మణులకుఁ బదిదినములు, క్షత్రియులకు పండ్రెండుదినములు, వైశ్యులకు పదునైదు దినములు, శూద్రులకు ముప్పది దినములును పూర్ణాశౌచము.

యాజ్ఞవల్క్యస్మృతిలో—

శ్లో॥ త్రింశద్దినాని శూద్రస్య తదర్థంన్యాయవర్తినః॥

అవఁగా పంచమహాయజ్ఞాదికర్మలు చేయుచున్న శూద్రులకుఁ బదునైదుదినములు పూర్ణాశౌచమని యెఱిఁగినది.

రజస్వలాశౌచమ్

శ్లో॥ ప్రథమేఽహని చండాలీ ద్వితీయే పతితా స్మృతా ।
తృతీయే రజకీ ప్రోక్తా చతుర్థే శూద్రికా భవేత్ ।
పంచమేఽహని శుద్ధా స్యాత్ దైవే పిత్ర్యే చ కర్మసు ।
చతుర్థేఽహని శుద్ధిస్స్యాచ్ఛుద్ధా సంభోగకర్మణి ।

తా॥ రజస్వలయైన స్త్రీ మొదటి దినమునందు చండాలిని, రెండవదినమునందు పతితురాలని మూఁడవదినమునందు చాకలిదానితో సమానంబని నాలుగవదినమునందు శూద్రస్త్రీతో సమానురాలని చెప్పఁబడినది. ఐదవదినమునందు దేవపితృకార్యముల విషయమై పరిశుద్ధురాలగును. నాలుగవదినమందున సంభోగకర్మకు శుచిస్నాతురాలని తాత్పర్యము.

శ్లో॥ రజస్వలా యదిస్నాతా పునరేవ రజస్వలా । అష్టాదశదినాదర్వాగశుచిత్వం న విద్యతే॥

తా॥ రజస్వలయైన స్త్రీ స్నానముచేసి శుచియై తిరిగి పదునెనిమిది దినంబులలోఁగా రజస్వలయగుచున్న యెడల నదిస్నానముచేఁ బవిత్రయగును; కాని యపవిత్రురాలుగాదని తాత్పర్యము.

కించ:— నిర్ణయసింధుధావశ్లోకస్మృతః॥

శ్లో॥ రజోదర్శనమారభ్య త్ర్యహమాశౌచమీరితమ్ ।
అనస్తిదశపర్యంతం స్నానమష్టాదశే త్ర్యహః॥
ఊనవింశే ద్వ్యహం స్త్రీణాముపస్థాత్త్ర్యహం స్మృతం ।
రజస్వలా చతుర్థేఽహ్ని స్నానాచ్ఛుద్ధిమవాప్నుయాత్ ।

తా॥ స్త్రీకి రజోదర్శనమైన దివసము మొదలుకొని ఆశౌచము ౩ దినములు, రజోదర్శనమైనదినము మొదలుకొని ౧౭ దినములలోపునఁ దిరిగి రజోదర్శనమయ్యె

చేసి స్నానము; పదునొకొండవ దినమున రజోదర్శన మయ్యెనేని ౧ దినము; ౧౨-వ దినంబున రజోదర్శన మయ్యెనేని ౨ దినములు; ఆపైన దిరిగి రజోదర్శన మయ్యెనేని మూఁడుదినములు. ఇది ఆంధ్రాచారము.

అయినను రజోదర్శన మైనదినము మొదలు ఆశౌచము మూఁడుదినములు; రజోదర్శనమైనది మొదలుకొని పదునెనిమిది దినములలోఁ దిరిగి రజోదర్శన మయ్యెనేని స్నానముచే శుద్ధియగును; పదునెనిమిది దినములకు పైన ఆశౌచము మూఁడుదినములు. ఇది ద్రావిడాచారము.

ఆశౌచనిర్ణయః

కాశ్యపః-శ్లో॥ రాత్రిం భాగత్రయం కృత్వా ద్వౌభాగౌ పూర్వవాసరే।
ఉత్తరార్ధం పరదినం మృతౌ తు మృతసూతకే॥

తా॥ రాత్రియందు రజోదర్శనము, జాతము, మృతము సంభవించినయెడల ఆ రాత్రికాలము మూఁడువంతులు చేసి మొదటి రెండు వంతుల కాలములోను రజోదర్శనాదులు సంభవించినయెడల పూర్వదినము, మూఁడవవంతులో సంభవించెనేని పరదినము గ్రాహ్యము.

జాతాశౌచప్రకరణమ్.

ధర్మప్రవృత్తౌ-శ్లో॥ జాతకం మృతకం చేతి ద్వివిధం సూతకం స్మృతమ్।
స్రావః పాతః ప్రసూతిశ్చ త్రివిధం జాతసూతకమ్॥

తా॥ జాతమనియు, మృతమనియు, ఆశౌచము రెండువిధములు; అందు జాతాశౌచము స్రావమనియు, పాతమనియు, ప్రసవమనియు, మూఁడువిధములు.

అత్రాదౌ స్రావపాతవ్యవస్థానిర్ణయః

పరాశరః-శ్లో॥ ఆచతుర్థాద్భవేత్ స్రావః పాతః పంచమషష్ఠయోః।
అత ఊర్ధ్వం ప్రసూతిః స్యాద్దశాహం సూతకం భవేత్॥

తా॥ గర్భధారణమైనది మొదలుకొని నాలుగు మాసములలోఁగా గర్భము జారెనేని అది స్రావమనియు, ఐదాఱవ మాసములయందు గర్భపతనము పడిపోయినచో (చెడిపోయినచో) అది పాతమనియు, ఏడవమాసము మొదలుకొని ప్రసూతి

కలుగు ప్రసవమునియు ప్రసవమందు దగ్గిర బదిదినము లాశౌచమనియు కొందఱు కలరు.

స్రావాశౌచనిర్ణయః

హారీతః-శ్లో॥ త్రిషు మాసేషు గర్భస్య స్రావే మాతు స్త్రిరాత్రకం।
చతుర్థేతు చతూరాత్రం మునిభి స్సముదీరితమ్॥

తా॥ మూడవమాస గర్భస్రావమందు బ్రాహ్మణస్త్రీకి మూడుదినములును, నాలుగవమాస గర్భస్రావమందు నాలుగువర్ణ స్త్రీలకును నాలుగుదినము లాశౌచము.

అత్ర విశేషః

మరీచిః-శ్లో॥ గర్భస్రావే యథా మాస మచిరేతూత్తమే త్ర్యహం।
రాజన్యేతు చతూరాత్రం వైశ్యే పంచాహ మేవచ।
అష్టాహేనతు శూద్రస్య శుద్ధి రేషా ప్రకీర్తితా॥

తా॥ మూడవమాస గర్భస్రావమందు బ్రాహ్మణాది చతుర్వర్ణ స్త్రీలకును క్రమముగా ౩-౪ ౫-౮ దినములును, నాలుగవమాస గర్భస్రావమందు చతుర్వర్ణ స్త్రీలకు ౪ దినము లాశౌచము.

పిత్రాదివిషయేనియమః

శ్లో॥ స్రావే నైవ పితు స్స్నానం సపిండానాం నవిద్యత ఇతి॥

తా॥ మూడవమాసగర్భస్రావమందు తండ్రికిని సోదరభ్రాతలకును స్నానముచే శుద్ధియనియు, జ్ఞాతులకు స్నానము నిమిత్తము లేదని యభిప్రాయము.

వృద్ధవిష్ణుః-శ్లో॥ త్రిరాత్రం స్రావ మాశౌచం మాతు రేవ విధీయతే।
పిత్రాదీనాం సపిండానాం సద్య శ్శుద్ధి ర్జలాప్లుతానితి॥

తా॥ మూడవమాసమందలి స్రావమందు తండ్రికిని సోదరభ్రాతలకును జ్ఞాతులకును స్నానముచే శుద్ధి యగును.

చతుర్థమాసె ఉపక్రాంతస్రావే జనస్యావిశేష మాహ.

వృద్ధవశిష్ఠః—

సూ॥ గర్భస్రావే మాసతుల్యా రాత్రయ స్త్రీణాం స్నానమాత్ర
మేవ పురుష స్యాపత్యాదిస్రావే త్రిరాత్ర మితి.

తా॥ నాల్గవమాసమందు యిందుకు లోన స్రావమందు తండ్రికి మూఁడు దినము లాశౌచము.

అథ పాతాశౌచనిర్ణయః

మరీచిః—శ్లో॥ పాతే మాతు ర్యథామాసం పిత్రాదీనాం దినత్రయం।
ప్రాచీనపదశీత్యా మపి.

శ్లో॥ పంచమే పంచమస్త్రే తు షడ్దినం పాతసూతకం।
మాతుస్త్వ మశౌచ స్యాపాంపితుశ్చ త్రిదినం సమమితి॥

తా। ఐదవమాసపాత మందైన దినములును, నాల్గవమాస పాతమందు దాని దినములును, తల్లి కాశౌచము; తండ్రికిని జ్ఞాతులకును మూఁడు దినములు పాతాశౌచ మనియు మరీచిచేఁ జెప్పఁబడెను. మరియుఁ ప్రాచీనపదశీతియందు గూడ చెప్పఁబడియున్నది. ఈపాతాశౌచము నాలుగువర్ణములకు సమానమేగాని భేదములేదని విశేషము చెప్పఁబడినది.

గ్రామాంతరగర్భపాతే విశేషః

శ్లో॥ అదంతజాతే తనయే శిశౌ గర్భచ్యుతే తథా।
సపిండానాంతు సర్వేషా మహోరాత్ర మశౌచకమితి॥

వ్యా:- అదంతజాతేమృతే జ్ఞాతీనా మహోరాత్రవిధానం దహనే
వేదితవ్యం.

తా॥ పైనిఁ జెప్పఁబడినగర్భపాతము గ్రామాంతరమందు జరిగెను పిత్రాదులకు ను జ్ఞాతులకును నొకదినమాశౌచమనిభావము.

చతుర్వింశతిమతే

శ్లో॥ అథ స్త్రా స్నవమా న్మాసా చ్చ్యుతిస్స్యా త్స్రావ ఏకథం।
మృతే జీవతి వా తస్మి న్నహోరాత్రి ర్మాసపంఖ్యయేతి।

తా॥ ఏడవనెలమొదలు మూఁడుమాసములలోపల ప్రసవమైనచో దంపతులకు జ్ఞాతులకును మాససంఖ్యచేఁ గ్రమముగా ఏడు దినము లాశౌచము, మాతకు స్త్రీకి పదిదినము లాశౌచము చతుర్వింశతిమతమునందుఁ జెప్పఁబడినది. ఏడవనెలకు ముందు ... యటులఁ ... వలెను.

అథ సపిండాదినిర్ణయః

వ్యాఘ్రపాదః :—

శ్లో॥ సపిండతా తు పురుషే సప్తమే వినివర్తతే। సమానోదకభావ స్త్వనువర్తేథా చతుర్దశాత్। జన్మనామ్నో స్స్మృతే రేకే తత్పరం గోత్రముచ్యత ఇతి।

వ్యా॥ ఏకస్మిన్ గోత్రే కూటస్థప్రభృతిగణితాః పుత్రపౌత్రాదయ స్సప్తపురుషాః। పరస్పరం సపిండాః। అష్టమప్రభృతి చతుర్దశపర్యంతా స్సమానోదకాః। తతః పర మేకవింశతిపర్యంతా స్సగోత్రాః। పంచదశా త్ప్రాగపి జన్మనామ్నో ర్మధ్యే యో రన్యతరస్య విస్మృతౌ సగోత్రా ఏవ। అస్మత్కుల ప్రభవోఽయ మితి స్మరణాభావా జ్జన్మవిస్మృతిః। దేవదత్త వంశ్యోఽయ మితి స్మరణాభావో నామవిస్మృతిః॥

తా॥ కూటస్థుఁడు మొదలుకొని యేడవపురుషునిపర్యంతము సపిండులనియు, ఎనిమిదవపురుషుఁడు మొదలుకొని పదునాలుగవపురుషునిపర్యంతము సమానోదకులనియు, పదియేనవపురుషుఁడు మొదలుకొని యిరువదియొకపురుషునిపర్యంతము సగోత్రులనియు, తెలియఁగవలెను. సమానోదకుఁడని తెలియనప్పుడు సగోత్రుఁడనిగాఁ దెలియవలెను.

నాభిచ్ఛేదనమ్.

అత్రాహ-జైమినిః :—

శ్లో॥ యావచ్ఛిద్యతే నాళం తావన్నాప్నోతి సూతకమ్ ।
ఛిన్నే నాళే తతః పశ్చాత్సూతకంతు విధీయత ఇతి॥

వ్యా:-నాళచ్ఛేదాత్ప్రాక్ జాతకర్మకరణాయ తత్సాహిత్యకరణాయ చ మాతాపిత్రోః పుత్రజన్మ స్నానాంత తత్సమాప్తిపర్యంతం సూతకం నాస్తీత్యర్థః.

తా॥ పుత్రోత్పన్నమైనప్పుడు జాతకర్మ చేయునప్పుడును నాభిచ్ఛేదనముకుఁ బూర్వము పిత్రాదులకు స్నానానంతరము జాతకర్మసమాప్తిపర్యంతము జాతాశౌచము లేదని యభిప్రాయము.

సమానోదకసగోత్రాశౌచనిర్ణయః

జాబాలిః—

[illegible]ర్యోదకానాంతు త్రిరాత్రాచ్ఛుద్ధిరిష్యత ఇతి.

తా॥ జాతాశౌచమందు సమానోదకులు మూఁడుదినములు గడచినప్పుడు పరిశుద్ధులగుదురని భావము.

ప్రాచీనగ్రంథే—

సగోత్రవిషయే జననాశౌచస్య వ్యాప్యస్మరణాత్తేషాం కిమపి నాస్తీతిద్రష్టవ్యం.

తా॥ సగోత్రులవిషయమై జాతాశౌచ మేగ్రంథమందును చెప్పఁబడనందున వారలకు స్నానమైనను నిమిత్తము లేదని తెలియవలెను. మఱియును సమానోదకసగోత్రాశౌచములు పైఁజెప్పినప్రకారము నాలుగువర్ణములకు సమానమేకాని భేదము లేదని తెలియవలెను.

సూతికాయాః

పచనాదికర్మస్వధికారనిర్ణయః

పైఠీనసిః- సూ॥ సూతికాం పుత్త్రవతీం వింశతిరాత్రేణ సర్వకర్మాణి కారయేన్మాసేన స్త్రీజననీమితి॥

తా॥ సూతికా స్త్రీ పుత్త్రునిఁ గనెనేని యిరువదిదినములు గడచినపిమ్మటను, పుత్త్రికను గనెనేని మాసముగడచినపిమ్మటను పచనాదికర్మముల కర్హురాలని తాత్పర్యము.

పితృగృహప్రసవేపిత్రాదీనామాశౌచనిర్ణయః

విష్ణురపి:-

సూ॥ సంస్కృతాసు స్త్రీషు నాశౌచం పితృపక్షే। తత్ప్రసవమరణే
పితృగృహే స్యాతాం తదైకరాత్రం త్రిరాత్రం చేతి॥

తా॥ తండ్రిగృహమునఁ బుత్త్రిక ప్రసవమైనను మృతినొందినను మాతాపితృభ్రాతలకు మూఁడుదినములును దత్సపిండులకు ఒకదినము నాశౌచమని భావము,

నాభిచ్ఛేదాత్పూర్వం శిశుమరణాశౌచనిర్ణయః

వృద్ధమనుః—జీవన్జాతో యదితతో మృతః సూతకఏవతు।
సూతకం సకలంమాతుః పిత్రాదీనాం దినత్రయమితి॥

స్మృత్యంతరేపి

శ్లో॥ నాభికృంతనతః పూర్వం శిశోర్విపద్యతే యది।
జాతాశౌచంతు సర్వేషాం త్రిరాత్రమితి నిశ్చయః॥
పశ్చాచ్ఛుద్ధిస్తుమృతకే పిత్రాదీనాం వినిర్ణయఇతి॥

తా॥ శిశువు ప్రాణముతోఁ బుట్టి నాభిచ్ఛేదమునకుఁ బూర్వము మరణము నొందెనేని దల్లికిఁ బదిదినములును, తండ్రికిని సోదరులకును జ్ఞాతులకును మూఁడు దినములున్ను జాతాశౌచమనియు, మృతాశౌచము స్నానమాత్రముచే నివర్తించును.

అథదాత్రివిడాచారము, పొత్తుకోయక మునుపు శిశువు చనిపోయినయెడల తల్లితోఁగూడ తండ్రి మొదలగుజ్ఞాతులు పదిదినములు పురుడు పట్టుదురు.

నాభిచ్ఛేదాత్పరంశిశుమరణేచాశౌచ నిర్ణయః

ధర్మప్రవృత్తౌ-

శ్లో॥ మృతస్య ప్రసవే చైవ నాభిచ్ఛేదా త్పురం మృతే ।
మాతుః పితుశ్చ సర్వేషాం దశాహం జ్ఞాతినాం స్మృతమ్॥

స్మృత్యంతరేపి-

శ్లో॥ ఛిన్ననాభే శ్శిశో ర్మృత్యౌ మృతస్య ప్రసవేఽపిచ ।
పితుశ్చ గోత్రిణాంచైవ సర్వేషాం పూర్ణసూతకమ్॥

తా॥ తల్లిగర్భమునందే మరణమునొంది శిశువు పుట్టినను నాభిచ్ఛేదనమైన పిమ్మట శిశువు మరణముఁబొందినను దలిదండ్రులకును సోదరులకును జ్ఞాతులకును పదిదినములు జాతాశౌచ మనిభావము.

బృహస్పతిః-

శ్లో॥ దశాహాభ్యంతరే బాలే ప్రమీతే తస్య బాంధవైః ।
శావాశౌచం నకర్తవ్యం సూత్యాశౌచం విధీయతే॥

తా॥ దశాహమునకులోఁగా శిశువు మరణము పొందినను జ్ఞాతులకు జాతాశౌచమేకాని మృతాశౌచము లేదని తాత్పర్యము.

కించ- నాభిచ్ఛేదా దూర్ధ్వం శిశుమరణే మాతాపితృభ్రాతౄణాం మృతాశౌచ మేవేత్యాహ వ్యాఘ్రః॥

శ్లో॥ జాతే మృతే సపిండానాం సద్యశ్శౌచం విధీయతే దశాహైన్తు
వదంపత్యో స్సోదరాణాం తథైవహి॥

తా॥ నాభిచ్ఛేదనమైనపిమ్మట దశాహమధ్యమందు శిశువు మరణము పొందినను జ్ఞాతులకు మృతాశౌచము స్నానముచే నివర్తించునదియు జాతాశౌచము

దశాహశేషముచే నివర్తించుననియుఁ, దలిదండ్రులకును సోదరులకును ఆశౌచము నివర్తియగునంతవఱకు మృతాశౌచముగాని జాతాశౌచముగానిదనియు, జన్మదినమునందే యా శిశువుమరణము నొందెనేనిఁ బదిదినములు మృతాశౌచమనియు, జన్మదినపానంతరము దశాహములోపలఁ బూర్వము మరణమునొందెనేని దశాహశేషముచేతనే శుద్ధి యనియు భావము.

శ్లో॥ అంతర్దశాహే జాతస్య శిశో ర్నిష్క్రమణం యది । సూతకే నైవ శుద్ధిస్స్యాత్త్రిరాత్రం స్యాత్తపోఽబ్రవీ దితి॥

తా॥ శాఖిచ్ఛేదనమైనపిమ్మట దశాహములోఁగా ఆశిశువు మరణమునొందెనేనిఁ దలిదండ్రులకును సోదరభ్రాతలకును జాతాశౌచశేషముచేతనే మృతాశౌచము నివర్తించు ననిభావము.

ద్రావిడానాంతు.

వా॥ ద్రావిడానాంతు కన్యాజననే మాతాపితృభ్రాతౄణాం పితృవ్యతత్పుత్రయోః పితామహతద్భ్రాత్రో స్త్ర్యాశౌచం అన్యేషాం కిమపి నాస్తి । పితృవ్యో భిన్నోదరశ్చే త్తస్యైవాఽశౌచం । తత్పుత్రస్యాశౌచంనాస్తి । మాతికాయాః స్త్రీప్రసవే చత్వారింశద్దినా న్యాశౌచం । పుంప్రసవే మాస మాశౌచమ్॥

తా॥ ద్రావిడులకు స్త్రీసంతానము గలిగినప్పుడుతల్లి తండ్రి అన్నదమ్ములు, పినతండ్రి వారిపుత్రులు, తాతలు పినతాతలు వీరలకుఁ దప్ప యితరులకు జాతాశౌచములేదు; భిన్నోదరుఁడగుపినతండ్రియొక్కకొడుకులకును ఆశౌచములేదు. స్త్రీప్రసవమునందు నలుబది దినములును పురుషప్రసవమునందు ముప్పదిదినములును దల్లికి జాతాశౌచము.

వా॥ పితృగృహే పుత్రీప్రసూతా చే త్తన్మాతాపిత్రో స్త్రిరాత్రం తద్భ్రాతు రేకరాత్రం । జ్ఞాతీనాం కిమపి నాస్తి॥

తా॥ తండ్రింటఁ బ్రసవించినయెడఁ దలిదండ్రులకు మూఁడుదినములును, అన్నదమ్ములకొకదినమును ఆశౌచముగలదు. జ్ఞాతులకేమియులేదు.

వా॥ దశాహమధ్యే శిశుమరణే మాతాపిత్రోః దశాహశేష పర్యంతం మృతకాశౌచం। భ్రాతౄణాం జాతాశౌచమేవ। దశమ దినే శిశుమరణే మాతాపిత్రోః దశాహా దూర్ధ్వం ద్విరాత్రం। తస్మిన్నేవదినే అన్త్యయామే శిశుమరణే త్రిరాత్రం। అన్య త్సర్వం సమానం॥

తా॥ పదిదినములలోపల శిశువు మరణించినయెడల పుట్టినదినము మొదలుకొని పదిదినములవరకు తల్లిదండ్రులకు మృతాశౌచము, అన్నదమ్ములకు పురుడుమాత్ర మందును. పదియవనాడు శిశువు మరణించినయెడల పదపరెండుదినము లాశౌచము పట్టవలయును, పదియవదినమునం దెనిమిదవజామున శిశువుమరణించినయెడల మూడు దినము లాశౌచము; మిగిలిన దంతయును సమానము.

అతిక్రాన్తాశౌచమ్

శ్లో॥ సపిణ్డానా మతిక్రాన్తం సూత్యాశౌచం న విద్యతే।
పితా శ్రుత్వా పుత్రజన్మ స్నానా చ్ఛుద్ధో భవ త్యలమ్॥

తా॥ సపిండులకు గడచిపోయిన సూతకాశౌచ మంటుకొనుట లేదు. తండ్రి పుత్రజన్మమును విని స్నానముచేసినతోడనే పరిశుద్ధుడగును.

దశాహోపరి పుత్రమరణే

శ్లో॥ దశాహానన్తరం పుత్రే మృతే పిత్రో ర్దినత్రయమ్।
భిన్నోదరాణాం భ్రాతౄణాం సోదరాణాం తథైవచ।
అవివాహితకన్యానా మేవమేవ భవేదఘమ్॥

తా॥ పదిదినములకు దర్వాత పుత్రుడు మృతినొందినయెడల తల్లిదండ్రులకును సోదరులకును భిన్నోదరులకును (సవతితల్లికొడుకులు) పెండ్లికానియాడపిల్లలకును మూడుదినాలు మృతకాశౌచ ముండును.

శ్లో॥ ఇతరేషాం సపిణ్డానాం నిర్ణయం యచ్చ తచ్ఛృణు।
సప్తవర్షాన్యపర్యన్తం ద్వివర్షా ద్దినమాత్రకమ్॥

టీ॥ ఇతరయైనసపిండులకు మూఁడేండ్లపర్యంతము సద్యస్స్నానముతో విశుద్ధిమును. పిమ్మట రెండేండ్లవఱకు ఒక్కదిన మాశౌచ మని తాత్పర్యము.

అనుపనీత మృతాశౌచమ్.

శ్లో॥ అర్వాగుపనయా త్పిత్రో ర్భ్రాతౄణాంచ దినత్రయం।
అర్వాగ్దంతోద్గమా చ్చౌలా త్తథోపనయనా త్క్రమాత్॥
సద్యోదినం త్రిరాత్రంచ సపిండానాం ప్రకీర్తితం।
దహనేతు త్రిరాత్రం స్యా దాశౌచ మపి గోత్రిణాం॥
అజాతదంతదహనే త్యాగే చైకాహ ముచ్యతే।
అతీత్యాంతం శూపనయా దర్వాక్స్నా స్యేవ కస్యచిత్॥

టీ॥ ఉపనయనము కాకమునుపు బాలుఁడు మరణించినయెడ మాతాపితృభ్రాతలకును జ్ఞాతులకును మూఁడుదినము లాశౌచము; దంతములు రాకమునుపు శిశువు మృతిఁబొందినయెడ జ్ఞాతులకు స్నానముతో సరి. పుట్టువెంట్రుకలు తీయకముం దైనయెడ నొకదినము. ఉపనయనము కాకముందైనయెడల మూఁడుదినములును జ్ఞాతుల కాశౌచము. అదు అనుపనీతమృతశిశువును దహనము చేసినపక్షమున మూఁడు దినములును, పండ్లురాకమునుపు దహనముగాని త్యాగముగాని చేసినప్పుడు ఒక్కదినము జ్ఞాతుల కాశౌచము. అనుపనీతమరణమునందు ముండాంతరాశౌచము పిత్రాదిజ్ఞాతుల కంతటికి తెలిసెను. అనుపనీతునికి దహనాది సంస్కారములను దేశాచారము ననుసరించి జరుపవలయును.

కన్యామరణాశౌచమ్.

శ్లో॥ అనూఢాయా మృతౌ పిత్రో ర్భ్రాతౄణాంచ దినత్రయం
దిన మాదంతజననా దితిధర్మవిదో విదుః।
జ్ఞాతీనాం స్నానమాచౌలా దావాగ్దానా ద్దినంభవేత్।
వాగ్దానేతు త్రిరాత్రంస్యా త్పితృభర్తృకులద్వయోః।
అనూఢాచే ద్విజః పశ్యే ద్దశాహం తన్మృతౌ భవేత్।

తా॥ పెండ్లి గానిశిశువు మరణించినప్పుడు మాతాపితృభ్రాతలకు మూడుదినము లాశౌచము. దంతములు రాకముందైనయెడ నొక్కదినంబని కొందఱు వచించిరి. దంతములువచ్చిన తరువాత చౌలకర్మ కాకమునుపు మరణించినయెడ జ్ఞాతులకు స్నానముతో సరి. చౌలకర్మ జరిగిన మొదలుకొనిగాని మూడవసంవత్సరము మొదలుకొనిగాని వాగ్దానములోపల మరణించినచో జ్ఞాతుల కొక్కదినంబును, వాగ్దానము మొదలుకొని వివాహములోపల మరణించెనేని, పుట్టినింటివారికిని మెట్టినింటివారికిని మూడుదినములును ఆశౌచము. పెండ్లికాకమునుపు రజస్వలయై మరణించినయెడల సపిండులకును పదిదినము లాశౌచము.

ఉపనీతమృతాశౌచమ్.

శ్లో॥ ఉపనీతమృతే పూర్ణం సర్వేషాం మృతకం భవేత్ ।
సోదకానాం త్రిదినం సగోత్రాణాంతు మజ్జనమ్ ।
ఉపనీతశ్చ వివాహితస్త్రీణా మప్యుపలక్షకః ।
స్త్రీణా ముపనయనస్థానే వివాహః పరికీర్తితః ॥

తా॥ ఉపనీతుడు మరణించినయెడ సపిండులకు సంపూర్ణాశౌచము; సమానోదకులకు మూడుదినములు ఆశౌచము - సగోత్రులకు స్నానముతో సరి - అనుపనీతుడు మరణించినపుడును, వివాహముకానిస్త్రీ మరణించినపుడును, వివాహముకానివాడు మరణించినపుడును, సమానోదకులకు స్నానముతో సరి - స్త్రీలకుపనయనములేదు - దానికి ప్రత్యామ్నాయము వివాహము నియమింపఁబడెను.

ప్రసూతమరణాశౌచమ్.

వా॥ వివాహో దూర్ధ్వం పితృగృహే ప్రసూతమరణే మాతాపితృభ్రా
తౄణా మనూఢభగినీనాంచ త్రిరాత్రం । జ్ఞాతీనామేకరాత్రిం
భ్రాతృపత్నీనాం స్నానమాత్రం । దౌహిత్రాణాంతు మాతా
పిత్రోస్త్రి రాత్రం భ్రాతృభగినీ నామేకరాత్రం జ్ఞాతీనాం
కిమపి నాస్తి ॥

తా॥ వివాహితస్త్రీ తల్లిదండ్రులయింట మరణించినపుడు తల్లి, తండ్రి, అన్నదమ్ములు, పెండ్లికాని చెల్లెండ్రు, వీరలకు మూఁడుదినములును, దాయాదులకొకదినమును, సూతకము అన్నదమ్ములభార్యలకు స్నానముతో సరి దాయాదులలోఁ దలిదండ్రులకు మూఁడుది... అన్నదమ్ములకు, చెల్లెండ్రకునొకదినము దాయాదుల కేమియు లేదు.

వా॥ యది మాతాపితృభ్రాతరో విభక్తా। భిన్నగృహవాసినశ్చేత్ పితృగృహే మరణే। పిత్రో రేవ త్రిరాత్రం। భ్రాతృగృహేచే ద్భ్రాతురేవ త్రిరాత్రం। జ్ఞాతిగృహేచే త్తేషా మేకరాత్రం। అన్యత్ర మరణే మాతాపితృభ్రాతౄణాం పక్షిణీ। జ్ఞాతీనాం కిమపి నాస్తి

తా॥ పితాపుత్రులు విభక్తులై వేర్వేరుగృహములం దుండినపుడు ఎవరింట మరణించునో వారికి మూఁడుదినములు సూతకము. తక్కినవారికి ఒకదినము. జ్ఞాతులయింట మరణించినపుడు పిత్రాదులకొక్కదినమును జ్ఞాతులకు మూఁడుదినములును. అన్యగ్రామమున జరిగినయెడల మాతాపితృభ్రాతలకు ౧౺ దినము. జ్ఞాతులకేమియు లేదు.

మాతాపితృమృతాశౌచమ్

వా॥ స్వగృహే పరగృహేవా మాతాపిత్రోర్మరణే పుత్ర్యా స్త్రిరాత్రమ్.

తా॥ తలిదండ్రులు ఎక్కడమరణించినను కూతురికి మూఁడు దినములు సూతకము.

సహోదరమృతాశౌచమ్

వా॥ భగినీగృహే భ్రాతృమరణా భగిన్యా స్త్రిరాత్రం పరగృహే పక్షిణీ గ్రామాంతరే ఏకరాత్రం.

తా॥ సోదరమరణము చెల్లెలింటజరిగినపుడు చెల్లెలికి మూఁడుదినములు-

ఇతరగృహంబున జరిగినయెడ చెల్లెలికి ౧½ దినము దేశాంతరమందైనయెడ ఒక్క దినము మాత్రము.

మాతామహ్యాదిమృతాశౌచమ్

వా॥ మాతామహ మాతామహీ మాతృష్వసృమాతుల మాతులానీ దౌహిత్రీభాగినేయానాం సన్నిధానమరణే త్రిరాత్రం అసన్నిధానే పక్షిణీ.

తా॥ అమ్మతండ్రి- అమ్మమ్మ- పినతల్లి- పెదతల్లి- మేనమామ- అతని పెండ్లాము- కూతురికొడుకు- మేనల్లుడు, వీరుమరణించినపుడు మూడుదినములు. దేశాంతరమునందుండి వినినయెడల ౧½ దినము మాత్రము.

శ్వశ్రూశ్వశురమృతాశౌచమ్

వా॥ శ్వశ్రూశ్వశురయోః సన్నిధానే జీవద్భార్యస్య జామాతుః త్రిరాత్రం అసన్నిధానే పక్షిణీ మృతభార్యస్య జామాతుః సన్నిధానేప్యేకరాత్రం భార్యాసంతతౌ స్థితాయాంతు త్రిరాత్రం

తా॥ భార్యయుండగానపుడు అత్తమామలు మరణించినయెడ మూడు దినములు- దేశాంతరమందున వినినయెడల ౧½ దినము. అత్తమామలు సమీపమునందు మరణించినపుడు అపత్నీకునకు అనగా భార్యలేనివాడు ఒక్క రాత్రిమాత్రము. భార్యయున్నను లేకున్నను సంతానమున్నయెడల మూడుదినములు మాత్రము.

స్యాలాదిమరణాశౌచమ్

వా॥ భగినీపతేస్తు స్వగృహే పరగృహే వా స్యాలమరణే ఏకరాత్రం। స్యాలపుత్రమరణేప్యేకరాత్రం॥

తా॥ భార్యయొక్క అన్నదమ్ముల మరణమునందును వారిపుత్రుల మరణమునందును, ఒక్కదినము మాత్రము. గ్రామాంతరంబున జరిగినయెడ స్నానముతో సరి.

అనుపనీతభ్రాత్రాది మరణమునందు.

వా॥ అనుపనీత భ్రాతృమరణే సన్నిధానేపి భగిన్యాః స్నానమాత్రం। భ్రాతృపుత్రమరణేప్యేవమేవ।

తా॥ ఒడుగుకాని తమ్ముడు కొడుకు గాని ఏకగ్రామమున మరణించినప్పుడు త్రిరాత్రి స్నానములో సరి.

భగినీమృతాశౌచమ్.

వా॥ భ్రాతృగృహే భగినీమరణే భ్రాతుస్త్రిరాత్రం । పరగృహేపక్షిణీ । గ్రామాంతరే ఏకరాత్రం॥

తా॥ చెల్లెలి మరణము అన్నదమ్ముల యింట జరిగినయెడ వారికి మూడుదినములును ఇతరుని యింట జరిగిన ౧½ దినమును, ఇతర దేశంబున జరిగిన వొక్కదినంబును ఆశౌచము.

దత్తపుత్రీమృతాశౌచమ్

వా॥ దత్తపుత్రమరణే పూర్వాపర పిత్రోః స్వపుత్రాణాంచ త్రిరాత్రం। అసన్నిధానే త్వేకరాత్రం । పితృద్వయజ్ఞాతీనాం సన్నిధానేప్యేక రాత్రం । అసన్నిధానే స్నానమాత్రం । అనుపనీతదత్త పుత్ర మరణేతు సన్నిధానేపి స్నానమాత్రం । దత్తస్యపుత్రజననే మరణేవా ఉపనయనాత్పరమపి జనకవర్గస్య స్నానమాత్రం । దత్తస్య జనకపితృ మరణే త్రిరాత్రం । ప్రతిగృహీతృపితృమరణే దశరాత్రం తన్మరణే ప్రతిగృహీతు రేకరాత్రం । యదిదత్త స్వీకారానంతరం జాతఔరస పుత్రస్సం స్కర్తా తదా దత్తస్య త్రిరాత్రమేవ॥

తా॥ అనుపనీత దత్తపుత్ర మరణమునందు జనకతండ్రికి పెంపుడుతండ్రికి వానిపుత్రులకును మూడు దినములాశౌచము. దేశాంతరమునందైన యెడల నొకదినము ఉభయజ్ఞాతులకు సమీపమునం దొక్కరాత్రి, దూరపుజ్ఞాతులకు స్నానముతో సరి దత్తపుత్రునకు ఉపనయనముగాక సమీపమున మరణమునొందినను జ్ఞాతులకు స్నానముతో సరి. దత్తునకు పుత్రుడుపుట్టినను ఉపనీతుడై మరణించినను జనకపితృసంబంధిజ్ఞాతులకు స్నానములో సరి. జనకపితృ మరణమునందు దత్తపుత్రునకు మూడుదిన

ములు యాశౌచము, ఉపనయనమగు దత్తునకుగాని ప్రతిగృహీతకుగాని మరణించినయెడల సపిండులకు
పరస్పరము పదిదినములాశౌచము. దత్తతజరిగినపిదప జనకపితృసపిండులకు మరణము
సంభవించినప్పుడు పితృపిండములందు దత్తునకు మూఁడుదినములు యాశౌచము.

ఆత్మబంధ్వాది మృతాశౌచమ్

వా॥ ఆత్మబంధూనాం మాతృబంధూనాం పితృబంధూనాంచ మరణే
సన్నిధానేపక్షిణీ । అసన్నిధానేత్వేకరాత్రం॥

తా॥ ఆత్మబంధువులు- పితృబంధువులు- మాతృబంధువులు- వీరిలు దగ్గర
మరణించినపుడు ౧॥ దినము. దేశాంతరమునందు జరిగినయెడల ఒకదినము యాశౌచము

సాపత్నీయమాతృవర్గమృతాశౌచమ్

వా॥ సాపత్నీయ మాతృవర్గ మాతులాదేర్మరణే సన్నిధానే ఏకరా
త్రిం । అసన్నిధానే స్నానమాత్రం॥

తా॥ సవతితల్లి సహోదరులు మొదలగువారు మరణించినపుడు సమీపమునం
దొకదినము, దేశాంతరమందైనయెడల స్నానముతోసరి.

దత్తప్రతిగ్రహీతృవర్గమాతులాది మృతాశౌచమ్

వా॥ దత్తస్య ప్రతిగ్రహీతృ వర్గస్య మాతులా దేర్మరణే దత్తస్య
సన్నిధానే ఏకరాత్రం అసన్నిధానే స్నానమాత్రం. దత్తజనక
వర్గస్య మాతులా దేర్మరణే సన్నిధానే ఏకరాత్రం॥

తా॥ పెంపుడుతల్లియొక్క అన్నదమ్ములు మొదలగువారు మరణించినపుడు
దత్తపుత్రునకు సమీపమునం దొకదినము, అన్యగ్రామమునందు స్నానముతోసరి.
దత్తునకుజనకతల్లి యన్నదమ్ములు మరణించినప్పుడు ఒక్కదినము యాశౌచము, ఇతర
గ్రామమునందు స్నానముతోసరి.

సాపత్నపుత్ర్యాదిమృతాశౌచమ్.

వా॥ సపత్నీపుత్రీమరణే సాపత్న్యమాతు రేకరాత్రం । మాతృసప
త్నీ మరణే సపత్నీ పుత్ర్యా అప్యేక రాత్రంఅసన్నిధానే స్నాన
మాత్రం॥

తా॥ సపిండులయందు మరణించినప్పుడు సపిండులకు ఒకదినము, సమానోదకులకు ఒకదినము, దూరమునందైనయెడల స్నానముతోశుద్ధి.

అసపిండమృతాశౌచమ్.

వా॥ దౌహిత్రభాగినేయవ్యతిరిక్తానామసపిండానామనుపనయనాత్పూర్వం మరణే సన్నిధానేపి స్నానమాత్రం। దౌహిత్రభాగినేయయోస్తు ప్రాగుపనయనాన్మరణే పక్షిణీ। తదూర్ధ్వం త్రిరాత్రం బాలానాం పూర్వం తు స్నానమాత్రం॥

తా॥ దౌహిత్రులు మేనల్లుడు వీరలుదక్క తక్కిన యనుపనీతులగు అసపిండులు సమీపమున మరణించిన స్నానముతోశుద్ధి. దౌహిత్రుడు, మేనల్లుడు, వీరు అనుపనీతులై మరణించినప్పుడు ౧½ దినము, ఉపనీతులైనయెడల త్రిరాత్రము, బాలురుగా మరణించినప్పుడు స్నానముతోశుద్ధి.

వా॥ మాతృష్వస్రాదీనామసపిండస్త్రీణాం వివాహాత్పూర్వం మరణే సన్నిధానేపి స్నానమాత్రం॥

తా॥ అసపిండులగు పినతల్లి మొదలగు స్త్రీలు అవివాహితలై సన్నిధిని మరణించినను స్నానముతోశుద్ధి.

జామాతృమృతాశౌచమ్.

వా॥ జామాతృమరణే సన్నిధానే పక్షిణీ। అసన్నిధానే త్వేకరాత్రం। తస్యైవ శ్వశురగృహే మరణే త్రిరాత్రం॥

తా॥ అల్లునిమరణము సమీపమున జరిగిన ౧½ దినము, దూరమున జరిగిన ఒక దినము. తనయింట మరణించినయెడల మామకు మూఁడుదినములు సూతకము.

వా॥ యోనిసంబంధేషు యే పురుషాః తత్పత్నీనాం మరణే సన్నిధానే స్నానమాత్రం। మాతులాన్యాస్తు విశేషవిధానాత్ త్రిరాత్రం। యోనిసంబంధేషు యాః స్త్రియః తద్భర్తృమరణేపి స్నానమాత్రం॥

తా॥ యోనిసంబంధముగల పురుషులయొక్క భార్యలును, అక్కచెల్లెండ్రయొక్క భర్తలును మరణించినప్పుడు స్నానముతో పరిశుద్ధుడు. తనయొక్క భార్య మరణించినప్పుడు మూఁడుదినములుండవలెను.

గురుశిష్యమృతాశౌచమ్.

వా॥ జప్యమంత్రోపదేష్టుర్మృతే సన్నిధానే పక్షిణీరాత్రిం। అసన్నిధానే సజ్యోతిః॥ తచ్ఛిష్యమృతౌ తస్యాపి తథైవ॥

తా॥ మంత్రోపదేశము చేసినగురువు సమీపమున మరణించినప్పుడు శిష్యునకు రాత్రిమాత్రము. దూరమున సంభవించినయెడల వినినదినము పగలు రాత్రియును మాత్రము. శిష్యుడు మరణించినప్పుడు గురువునకు నట్లే యగును.

వా॥ పరిణీతానాం స్త్రీణాం మాతృపితృభ్రాతృపితృవ్యమాతామహపితృ వర్గ బంధుమరణే స్నానమాత్రమితిధర్మ ప్రవృత్త్యనుసారిణ ఆంధ్రాదయః। ఇతరేతు పక్షిణ్యాదిక మాచరన్తి। ద్రావిడా స్తు సర్వసాధారణ్యేన పరిణీతాస్త్రీణ్యా యుక్తత్రిరాత్రయోగినః పక్షిణ్యాదిక మాచరంతి॥

తా॥ పెండ్లి అయినస్త్రీలు మాతృపితృభ్రాతృపితృవ్యులు తప్ప తక్కిన పితృవర్గ బంధువుల మరణమునందు స్నానమాత్రము చాలునని ధర్మ ప్రవృత్తియందు చెప్పబడినది. కొందరు పక్షిణ్యాద్యాశౌచము నవలంబించుచున్నారు. ద్రావిడులలో విశేషముగా వివాహితస్త్రీలు, వారి ప్రీతియోగములను బట్టి పక్షిణ్యాద్యాశౌచము పట్టుచున్నారు.

అతిక్రాంతాశౌచనిరూపణమ్.

శ్లో॥ తత్రదాశౌచమాఖ్యాత మతిక్రాంత మనేకధా।

తా॥ జ్ఞాతుల మరణకాలమున అతిక్రమించి వినినప్పుడట్టి యాశౌచ మనేక విధములగును,

వా॥ జ్ఞాతీనాం మరణాద్దశాహమధ్యే శ్రుతంచేద్దశాహశేషేణశుద్ధిః। దశాహాదూర్ధ్వంతు మాసత్రయమధ్యే త్రిరాత్రం। తతష్షణ్మాసమధ్యే పక్షిణీ। తతస్సంవత్సరపర్యంత మేకరాత్రం। సంవత్సరాదూర్ధ్వంతు స్నానమాత్రం। నవమాసాదూర్ధ్వం స్నానమాత్రమిత్యేకే॥

తా॥ మరణించిన దినము మొదలుకొని పదిదినములలోపల జ్ఞాతిమరణ వృత్తాంతము వినియెడల శేషించిన దినములవరకు మూతకము పట్టవలెను. పదిదినములు దాటినతరువాత మూడుమాసములలోపల వినినయెడల మూడుదినములును అటుపైని ఆరుమాసములలోపల వినినయెడల ౧౹ దినము, అటుపిమ్మట సంవత్సరము ముగియులోపల వినినయెడల ఒకరాత్రియు మూతకము, సంవత్సరము అయినపిమ్మట స్నానముతో శుద్ధి, మరణించిన తొమ్మిదిమాసములకు పైన వినియెడల స్నానమాత్రమని కొందఱు చెప్పుదురు

త్రిరాత్రాశౌచమ్.

వా॥ త్రిరాత్రాశౌచినాం మరణం త్రిరాత్రమధ్యే శ్రుతంచేచ్ఛేషేణశుద్ధిః। త్రిరాత్రేఽతిక్రాంతే స్నానమాత్రం॥

తా॥ త్రిరాత్రమూతకముగలవారు మూడు దినములలోపల వినినయెడల శేషించిన దినములవరకు మూతకము పట్టవలెను. మూడు దినములు అయినపిమ్మట వినినయెడ స్నానముతో శుద్ధి.

పక్షిణ్యాశౌచమ్.

వా॥ పక్షిణ్యాశౌచినాంతు మరణం పక్షిణీమధ్యే శ్రుతంచేచ్ఛేషేణశుద్ధిః। పక్షిణీకాలేఽతిక్రాంతే స్నానమాత్రం। యావజ్జీవం పక్షిణీత్యేకే॥

తా॥ పక్షిణ్యాశౌచముగలవారు పక్షిణిమధ్యమున వినినయెడల మిగిలినదినములందు మూతకము పట్టవలెను. అటుపిమ్మట వినినయెడల స్నానముతో శుద్ధి. ఎప్పుడు వినిన ౧౹ దినము పట్టవలెనని కొందఱు చెప్పుదురు.

ఏకరాత్రాశౌచమ్.

సూ॥ ఏకరాత్రాశౌచినాం తు రాత్ర్యతిక్రాంతే స్నానమాత్రం॥

తా॥ ఏకరాత్రాశౌచము గలవారు, ఒక రాత్రి అయిన తరువాత వినినయెడల స్నానము మాత్రము చేయవలయును.

మాతాపితృమృతాశౌచమ్.

వా॥ మాతాపితృ విషయే దత్తకస్యాపి దశాహాభ్యంతరే త్రిరాత్రం। తదూర్ధ్వం పక్షిణీతి ధర్మప్రవృత్త్యనుసారేణ త్రిరాత్రాతిక్రాంతే స్నానమిత్యన్యే।

తా॥ దత్తపుత్రుడు తల్లిదండ్రుల మరణవార్తను ౧౦ దినములలోపల వినిన యెడల మూడు దినములు మూతికను పట్టవలెను, అటుపిమ్మట వినినయెడల పక్షిణి యని ధర్మప్రవృత్తియందు చెప్పబడినది, మరణించిన పిమ్మట మూడు దినములకు పైన వినినయెడల స్నానము మాత్రమని కొందరు.

పుత్రికాదిన్యాశౌచమ్.

వా॥ పుత్రికాదిగినిభ్రాతృపిత్రాదినప్రతియోగినాం దశాహాభ్యంతరే పక్షిణీ। తదూర్ధ్వమేకరాత్రమితి ధర్మప్రవృత్తిః॥ యావజ్జీవం పక్షిణీత్యపరః పక్షః॥ పక్షిణీకాలాతీతే స్నానమితి తృతీయః॥

తా॥ కూతురు, చెల్లెలు, అక్కచెల్లెండ్లు మరణించినప్పుడు వారి ప్రతియోగికులకు పదిదినములలోపల పక్షిణ్యాశౌచము. అటుపిమ్మట వినినయెడల ఒక్క రాత్రి యని ధర్మప్రవృత్తియందు చెప్పబడినది. ఎప్పుడు వినినను పక్షిణి యని కొందరు చెప్పిరి. పక్షిణ్యాశౌచము పట్టదగిన కాల మతిక్రమించిన యెడల స్నానమే యని మఱికొందరు చెప్పిరి.

ప్రతియోగికుల స్వరూపమ్.

శ్లో॥ మాతృష్వసృసుతాపుత్రీ పితృష్వసృసుతస్త్రియౌ। స్వసా పితృవ్యపుత్రీ చ స్వసృపుత్రీ పితృష్వసా। భాతృపుత్రీ చ దౌహిత్రీ

పౌత్రీతత్పుత్రి తాం గినా। స్త్రీత్వాసాచక్యాది త్పౌత్రీవత్కణ్యా శౌచినామిథః॥

తా॥ పెద్దతల్లియొక్క, పుత్రీపుత్రులును, పినతల్లియొక్క పుత్రీపుత్రులును, ఒకరికొకరు ప్రతియోగులగుదురు. మేనత్తయొక్క పుత్రీపుత్రులును, మేనమామయొక్క పుత్రీపుత్రులును ఒకరికొకరు ప్రతియోగులు, చెల్లెలి- అక్క, అన్న, అక్కలు, చెల్లెలు తమ్ముడు ప్రతియోగులు, కూతురుకి మాతులకి పెదతండ్రి పుత్రీపుత్రులు ప్రతియోగులు, మేనకోడలికి పినతల్లి మేనమామ వీరలు ప్రతియోగులు మేనత్తకు, మేనల్లుడు మేనకోడలు వీరు ప్రతియోగులు భార్యాపుత్రికకు మేనత్త పినతండ్రి పెదతండ్రులు ప్రతియోగులు, దౌహిత్రులకి తల్లితల్లి, తల్లితండ్రి ప్రతియోగులు, మనుమరాలికి తండ్రితల్లి తాతయును ప్రతియోగులగుదురు, వీరలుమరణించినపుడు పక్షిణి దినమాశౌచముగలదు.

పుత్రమృతాశౌచమ్.

వా॥ పుత్రవిషయే పితుర్దశాహాదూర్ధ్వం సంవత్సరపర్యంతం త్రిరాత్రం తదూర్ధ్వంతుస్నానమాత్రం ఏకరాత్రమితి కేచిద్వదంతి అకృతక్రియే పుత్రే సంవత్సరాదూర్ధ్వ మపి త్రిరాత్రమస్తి॥

తా॥ పుత్రుడు మరణించినపుడు ౧౦ దినములకుపైన సంవత్సరములోపల వినిన యెడల తండ్రికి మూడుదినములాశౌచము, అటుపిమ్మట వినిన యెడల స్నానమాత్రమని కొందరును, ఒకరాత్రియని కొందరును వచించిరి. పుత్రునికి పరలోకక్రియలు జరుగనియెడల సంవత్సరానంతరము కూడ తండ్రికి మూడుదినములు మాత్రము.

సాపత్న్యమాతృమరణే

వా॥ సాపత్న్యమాతృమరణే సంవత్సర పర్యంతం త్రిరాత్రం సంవత్సరాదూర్ధ్వం యావజ్జీవం పక్షిణీ। తస్యా అకృతక్రియత్వే అనపత్యత్వే చ సంవత్సరా దర్వాగ్దశరాత్రం, తదూర్ధ్వం త్రిరాత్రం ఇదమితసాపత్న్య మాతురాశౌచం త్రింశద్యోజన దేశవ్యవధానే భవతి॥

తా॥ సవతితల్లి మరణించినప్పుడు ౧౦ దినములున్నైన సంవత్సరములోపల ప్రతిదినము మూడుదినములాశౌచము, సంవత్సరమునకు పైన ఎప్పుడువినినను పక్షిణ్యాశౌచము, సవతితల్లికి కుమారులతో పరలోకప్రాప్తి జరిగినప్పుడు, సంవత్సరములోపల వినిన ౧౦దినములు. మాతృ సంవత్సరమునకు పిమ్మట వినినయెడ మూడుదినములు. సవతితల్లి ఆశౌచము మూడుదినములైనను మూడుదినములు కర్తలను విడువకూడదు.

మాతాపిత్రోర్మరణే.

వా॥ మాతాపిత్రోర్మరణే తయోరిత్యక్తయోస్త్వేవ మాసత్రయం దశరాత్రిః । స్యాత్క్రియా త్రేతువింశతి వర్షపర్యంతం దశరాత్రం । తదూర్ధ్వం త్రిరాత్రం । దశాహమధ్యే శ్రుతించేత్ శేషేణ శుద్ధిః॥

తా॥ తల్లిదండ్రులు చనిపోయినప్పుడు వారికి ప్రేతక్రియలు జరిగినయెడల తాను ఆ క్రియలయందు కాలములో చెప్పుకొనినను ౧౦దినములాశౌచము పట్టవలెను, ప్రేతకృత్యములు జరిగినయెడల సంవత్సరములోపల చెప్పుకొనినను, ౧౦దినములు మాత్రము. ఆమీదట వినినయెడల మూడుదినములు, మరణించిన పదిదినముల లోపల వినినయెడల మిగిలిన దినములయందు మాత్రమే ఆశౌచము.

అనేకాశౌచసన్నిపాతాశౌచమ్.

వా॥ సమయోస్సజాతీయయోశ్శౌచయోః పూర్వాపరయోస్సన్నిపాతే పూర్వాశౌచకాలేనైవ శుద్ధిః॥ విషమయోస్సజాతీయయోరాశౌచయోస్సన్నిపాతే పూర్వం వాపరం వాయద్ధికకాలం తేనైవ శుద్ధిః అల్పమపి పూర్వాశౌచముత్తరాశౌచాద్ధికకాలం చేదత్తేనైవ శుద్ధిః॥

తా॥ సమానకాలము గలదియు, ఒక్కజాతిగలదియు నగు ఆశౌచములలో కాలము వచ్చినయెడల మొదటిదానివలన మాత్రమే శుద్ధి పొందవలయును. రెండవది అక్కర లేదు. ఒక్కజాతిగల మాతృకములైనను తక్కువకాలము గలిగియుండిన, ఎక్కువ

కాలముగల మాసికమునుమాత్ర ముపలంభింపవలయు. మొదటవచ్చిన మాసికము కొంచెము కాలముగలదైనను, రెండవమాసికము యొక్క సగము కాలమునకు కొంచె మెక్కువకాలము కలిగియుండినను, మొదటవచ్చిన యశౌచము చే శుద్ధివలయు.

ఏకకాలేజాతమృతాశౌచమ్.

వా॥ వినాతీయ యో ర్యోగేసమే సవాధికేన నాశౌ వేనశుద్ధిః సూతిరక్షి కాలా చేద్యా త్యాశౌ చేనశుద్ధిః॥

తా॥ జాత, మృతమాసికము లొక్కసారి వచ్చినపుడు, మృతమాసికము సమానకాలాధిక్యములు గలదైనను మృతమాసికము చే నశుచింపవలయు. జాతాశౌచ మధిక కాలము గలిగియుండిన [illegible] చేపట్టవలయు.

పూర్వాశౌచాంతేపునరాశౌచమ్.

వా॥ పూర్వాశౌచస్యదశమదినేపునః పూర్వాశౌచాంత రేపాప్తే పూర్వ స్యాపూర్వాశౌచా మాద్యేయము త్తరాశౌచం దినద్వయంకుర్యాత్ దశమదినస్య [illegible] సూర్యోదయా ద్విర్యాగే స్మిన్ పూర్వాశౌచే ప్రాప్తే పూర్వస్యాపూర్వేం దినత్రయము త్తరాశౌచం కుర్యాత్ । మాతాపిత్రో మరణాశౌచస్య ఆశౌచాంత రేణయోగే పూర్వేణ [illegible] రేణవా మాతాపిత్రోరా శౌచేనశుద్ధిః॥

తా॥ పూర్వాశౌచముయొక్క పదియవదినమున వేరొక పూర్వాశౌచము కలిగినయెడల, మొదటిది పూర్తి అయినతరువాత రెండవదానికి రెండుదినము లాశౌచము పట్టవలయు. పదియవదినాంతమందలి సూర్యోదయమునకు ముందొక ఘటి కలిగినయెడల పిమ్మట రెండవదానికి మూడుదినములు పట్టవలయు, తలిదండ్రుల మరణాశౌచమధ్యమందైనను, తరువాతనైనను ముందైనను, వేరొకమాసికము కలిగిన యెడల మాతాపితాశౌచమును మాత్రమే పట్టవలయు.

వా॥ దాహకస్యయద్దహన నిమిత్తమాశౌచం తస్యాశౌచాంత రేణ యోగే దహనాశౌచేనశుద్ధిః॥

తా॥ దహనము చేసినవానికి కలిగియుండు దహనసూతకమధ్యమున వేరొక సూతకము కలిగినయెడల మొదటిదానిచేతనే శుద్ధికలుగుచున్నది.

మాతాపితౄణాం పుత్రజననాశౌచమ్.

వా॥ మాతాపిత్రోః పుత్రజన్మనిమిత్తాశౌచస్య అశౌచాంతరేణ యోగే పుత్రజననాశౌచేన శుద్ధిః । పుత్రీజననస్యైవమేవ । పితుః ప్రేతసంస్కారాత్ప్రాక్తు పూర్వేణ వా పరేణ వా ప్రేతాశౌచేనైవ పుత్రజననాశౌచస్య నివృత్తిః । అసంస్కారాత్ప్రాక్తు మృతాశౌచమపి జననాశౌచేన శుధ్యతి కేచిత్తు సంస్కారాదపి పుత్రజననాశౌచమేవ ప్రబలమిత్యాహుః ।

తా॥ తల్లిదండ్రులకు పుత్రజననసంబంధమగు పురుడు కలిగియుండగా పురుడు కాని మైల కలిగినయెడల మొదటిదానిని మాత్రమే అవలంబింపవలయును; కూతురి జననమునందును నిట్లే కావలెను; తండ్రికి ప్రేతసంస్కారము చేయువరకుగాని అంతకుముందుగాని పుత్రజననాశౌచము కలిగినపుడు మృతసూతకమును మాత్రమే అవలంబింపవలయును, ప్రేతకృత్యముల తరువాత అశౌచము మాత్రము పట్టియుండునపుడు పుత్రుడు కలిగినయెడ మొదటిదానిని విడిచి జాతాశౌచమును పట్టవలయును; ప్రేతసంస్కారముల తరువాత వానికి పుత్రజననాశౌచము ప్రబలమని కొందరు వచించెదరు.

పితృమరణానంతరే మాతృమరణమ్.

వా॥ పితృమరణాశౌచమధ్యే మాతృమరణే పితురాశౌచాదూర్ధ్వం మాతుః పక్షిణీం కుర్యాత్ । పితుస్సన్న్యాసే దుర్మరణే వా న పక్షిణీ, కింతు మాతృమరణాదారభ్య పూర్ణమేవాశౌచం కుర్యాత్ ।

తా॥ తండ్రిమరణించిన సూతకము కలిగియుండునపుడు తల్లిమరణము కలిగినయెడల మొదటిసూతకము తీరినవెనుక రెండవదానికి ౧½ దినము సూతకము పట్టవలయును; తండ్రి సన్న్యాసియై మరణించినను దుర్మరణము పొందినను, సూతకము పట్టక మాతృమరణదినము మొదలు సంపూర్ణసూతకము పట్టవలయును.

వా॥ మాతృ మరణా శౌచమధ్యే పితృమరణేపితుః పూర్ణమేవాశౌచం కుర్యాత్ । అనుగమనేతు దినాంతరమరణేపి మాతుః పక్షిణీ భవతి । ఏతదుత్తరత్రతంత్రేణైవశుద్ధిః । అనుగమనం వినాద్వైవాన్మాతృమరణే పక్షిణీ భవతి । సాచదశమ దినాత్ప్రాగేవపితుర్దశమదినేమాతృ మరణేతు దినద్వయాధికంభవతి । అత్ర పక్షిణీమధ్యే దినద్వయమధ్యేచ పితుశ్శ్రాద్ధశేషాన్స్యావస్వతంత్రేణైకోద్దిష్టంకుర్యాత్ । కర్తుస్తాత్కాలికీ శుద్ధిరస్తి॥

తా॥ తల్లిమరణమూలకము కలిగియుండినపుడు తండ్రిమరణము జరిగినయెడ మొదటిదానిని వదలి రెండవదానిని సంపూర్ణముగ నవలంబించి తండ్రికి క్రియలొనర్చినపిదప తల్లికి ౧౪ దినము మొదలుకొని మూపట్టి క్రియలొనర్పవలయును; తల్లియును గమనముచేసి తండ్రితోగూడ మృతినొందినను ఇంకొకదినమున మృతినొందినను, ఈ ౧౪ దినముకూడ అక్కరలేదు. తంత్రముగలన శుద్ధిగలుగును. పితృమరణమునందును గమనము చేయక తొమ్మిది దినముల లోపల ద్వితీయాగమనముగలన తల్లిమృతినొందినయెడ తండ్రికిగ్రిగా లొనర్చిన పిదప తల్లికి ౧౪ దినము మొదలుకొని మూపట్టి క్రియలొనర్పవలయును. తండ్రిపదియవదినమున తల్లిమరణించినయెడ, రెండుదినములు పట్టవలయును. మాతృ విషయమైచెప్పిన రెండువిధములయందును తాత్కాలిక శుద్ధిగలదు గనుక తండ్రికి ఏకాదశాహమునందే ఏకోద్దిష్టమును స్వతంత్రముగనే చేయవచ్చును.

వా॥ పితృ మరణా శౌచమధ్యే దేశాంతరగత మాతృమరణ శ్రవణే మాతరికృత క్రియాయా ముభయోస్తంత్రేణశుద్ధిః । అకృతక్రియాయాంతు పితృదశాహాదూర్ధ్వంమాతుః పక్షిణీంకుర్యాత్ ॥

తా॥ తండ్రి మరణమూలకము కలిగి యుండినపుడు, పరదేశమునందు తల్లిమరణము జరిగినట్లు తెలిసి యాతల్లికి ప్రేతక్రియలు జరిగియుండిన, రెంటికిని తంత్రముగలన శుద్ధిగలుగును. తల్లికి క్రియలు కాకుండినయెడల తండ్రియొక్క పదిదినములు తీరినపిమ్మట తల్లికి ౧౪ దినము మొదలుకొని మూపట్టవలయును.

వా॥ మాతృ మరణాశౌచమధ్యే దేశాంతరగత పితృమరణ శ్రవణే శ్రవణప్రభృతి దశాహం పిత్రాశౌచంభవతి॥

తా॥ తల్లి మరణమూలేకము గలిగి యేడుదినములైన పరదేశమున తల్లిదండ్రుల మరణము జరిగినట్లు వినినయెడల నదిమొదలుకొని పదిదినములు శుద్ధి లేక మాశౌచము పట్టవలయును.

వా॥ దేశాంతరగత యోర్మాతా పిత్రోర్మరణే యుగపచ్ఛ్రుతే తంత్రేణశుద్ధిః॥

తా॥ తల్లిదండ్రులు పరదేశమున నేకకాలంబున మరణించిరని వినినయెడల రెంటికిని తంత్రముచేత శుద్ధికలుగును.

వా॥ అతిక్రాంత వర్తమానయోస్సన్నిపాతే వర్తమానే నాతిక్రాంతస్య శుద్ధిః। అతిక్రాంతస్య కాలాధిక్యే త్వతిక్రాంతేనైవ వర్తమానస్య శుద్ధిః। ఏవం దాహాత్ స్యాతిక్రాంతాశౌచేనైవ వర్తమానస్య శుద్ధిః। మాతృవిషయేతు నాయంవిధిః। కింతుపూర్వోక్త మేవపూర్ణమ్॥

తా॥ అతిక్రాంత వర్తమానాశౌచము ఏకకాలంబున గలిగినయెడ వానిలో నధిక కాలముగలదాని నవలంబింపవలయు. దాహాదికి అతిక్రాంతము సంభవించిన యెడల వర్తమాన సూతకముపనిలేదు. తల్లిదండ్రుల విషయమైయట్లుగాక పూర్వోక్తప్రకార మాచరింపవలయును.

దేశాంతర లక్షణమ్.

శ్లో॥ దేశాంతరం వదంత్యన్యే షష్టియోజన మాయతం
చత్వారింశ ద్వదంత్యన్యే త్రింశదన్యే తథైవచ॥

తా॥ దేశాంతరమనగా, అరువదియామడ ల్యవధానము గలదని కొందరును, నలువదియని కొందరును, ముప్పదియని కొందరును వచించిరిగాన దేశాచార గ్రహింపవలెను. (కొంచెము దూరము గలిగి మహానదులు పర్వతములు నడుమ నున్నను దేశాంతర మనిపించుకొనదు.

ఆత్మ బంధువుల వివరము.

శ్లో॥ ఆత్మపితృష్వసుః పుత్రా ఆత్మమాతృష్వసుస్సుతాః।
ఆత్మ మాతుల పుత్రాశ్చ విజ్ఞేయా ఆత్మబాంధవాః॥

తా॥ మేనత్త పుత్రులు, పినతల్లి పెదతల్లుల పుత్రులు, మేనమామ కొడుకులు వీరు ఆత్మ బంధువులు.

పితృబంధువులు.

శ్లో॥ పితుః పితృష్వసుః పుత్రాః పితుర్మాతృష్వసుస్సుతాః ।
పితుర్మాతుల పుత్రాశ్చ విజ్ఞేయాః పితృబాంధవాః ॥

తా॥ తండ్రియొక్క మేనత్త పుత్రులు, తండ్రిపినతల్లి పెదతల్లుల పుత్రులు తండ్రి మేనమామ కొడుకులు వీరు పితృబంధువులు.

మాతృబంధువులు.

శ్లో॥ మాతుః పితృష్వసుః పుత్రా మాతుర్మాతృష్వసుస్సుతాః ।
మాతుర్మాతుల పుత్రాశ్చ విజ్ఞేయా మాతృబాంధవాః ॥

తా॥ తల్లి మేనత్త పుత్రులు తల్లిపినతల్లి పెదతల్లుల పుత్రులు తల్లి మేనమామ కొడుకులు వీరు మాతృబంధువులు.

ఆశౌచాంతర కృత్యమ్.

వా॥ ఆశౌచాంతే సంగవేస్నాత్వా బ్రాహ్మణో హస్తాభ్యా ముదకం స్పృష్ట్వా శుధ్యతి । క్షత్రియో వాహన మాయుధం వా స్పృష్ట్వా శుధ్యతి । వైశ్యః ప్రతోదం రశ్మిం వా శూద్రో యష్టిమితి ॥

తా॥ సూతక దినములు గడచిన వెనుక సంగవమందు స్నానముచేసి యుదకమును స్పృశించుటచే బ్రాహ్మణుడును, వాహనమును గాని ఆయుధమును గాని తాకుటచే క్షత్రియుడును, కోలను గాని త్రాడును గాని తాకుటచే వైశ్యుడును, కఱ్ఱను దాకుటచే శూద్రుడును పరిశుద్ధులగుదురు.

శ్లో॥ ఆశౌచాంతేతు సంప్రాప్తే గోమయాది విలేపనైః ।
గృహశుద్ధిర్విధాతవ్యా పుణ్యాహం చైవ వాచయేత్ ॥

తా॥ సూతక దినములు గడచిన వెనుక గోమయాదులచే గృహమును శుద్ధి చేసి స్నానాదులచే పరిశుద్ధులై పుణ్యాహ వాచనమును జరిగింపవలయును.

పునర్దహన నిర్ణయః

స్మృత్యంతరే—

శ్లో॥ అమంత్రపూర్వం దగ్ధానా మంగవైకల్యశేషిణాం ।
అతథావమృతానాంచ పునర్దాహో విధీయతే ॥

తా॥ అయితే త్రిశయుగ దహనసంస్కారకర్మము జరుగబడినవానికిని దహన సంస్కారమునందు గొన్నియతిక్రమములు దహనము గాకుండువానికిని తిరుగ దహన సంస్కారము చేయవలె నని భావము.

స్మృత్యంతరే—

శ్లో॥ మంత్రవ త్సంస్కృతస్యాఽపి హ్యాసమాప్తోదకస్యతు ।
అర్వాగ్దశదినా దూర్ధ్వం పునర్దాహో విధీయతే॥

తా॥ మంత్రపూర్వకముగ దహనసంస్కారము జరుగబడినను ఉదకదానాది కృత్యములు జరుగకుండ నేని దశాహములోగా గాని దశాహానంతరమందు గాని పునర్దహనసంస్కారక్రియ జరిగింపవలె నని భావము.

స్మృత్యంతరే—

శ్లో॥ దేశాంతరమృతానాంతు రాజభి ర్వా విషాదిభిః ।
తేషాం మంగం పలాశాద్యైః కృత్వా దేహం పున ర్దహేత్॥

తా॥ దేశాంతరమందు మరణము నొందినవానియొక్కయు, రాజదండనచే మృతినొందినవానియొక్కయు విషాదులచే మరణము నొందినవానియొక్కయు శరీరమును పలాశాదులచే నిర్మించి పునర్దహన సంస్కారమును చేయవలెను.

పునర్దహనక్రియాయామ్
జ్ఞాతీనా మాశౌచనిర్ణయః

స్మృత్యంతరే—

శ్లో॥ దశాహాంతః పునర్దాహే శేషా చ్ఛుద్ధి స్సశౌచినాం ।
తదూర్ధ్వదహనే పూర్వ మాశౌచ స్యాగ్నిహోత్ర్యహం ॥
ఆశ్వలాయనః — సాగ్నిహీనాంతు నైవ స్యా త్కృత్స్న
స్స్యా ద్దాహిణోఽపిచ॥

తా॥ దశాహములోగా బునర్దహనము జరుగబడెనేని దశాహశేషముచే బుత్రులకును జ్ఞాతులకును శుద్ధియగుటయు దశాహానంతరమందు జరుపబడిన పూర్వాశౌచ మాచరింపని జ్ఞాతులకు మూడుదినములు పూర్వాశౌచ మాచరించిన జ్ఞాతులకు ఆశౌచము లేదనియు

ఆహితాగ్న్యనాహితాగ్ని మృతాశౌచమ్.

అంగిరాః—

శ్లో॥ అనగ్నిమత ఉత్క్రాంతే స్వాగ్నేస్సంస్కారకర్మణః।
శుద్ధిస్సంచయనాద్దాహాత్ మృతాహస్తు యథావిధి॥

తా॥ అనాహితాగ్ని మరణమునందు మరణదినము మొదలుకొనియు, ఆహితాగ్ని మరణమునందు దహనదినము మొదలుకొనియుఁ బుత్త్రులకును జ్ఞాతులకును పదిదినము లాశౌచము. ఆహితాగ్ని మరణమునందు దహనదినము మొదలుకొని శుద్ధిసంచయన దినములు గణనచేయవలయు ననియు, మృతతిథియందే ప్రత్యాబ్దికము జరిగింపవలయు ననియు, భావము.

జ్ఞాత్యాశౌచమధ్యే పతిభార్యా పుత్త్రాణాం మరణే.

శ్లో॥ జ్ఞాత్యాశౌచస్య మధ్యేతు స్వభార్యా మ్రియతే యది।
మరణాదిదశాహం స్యాన్న పూర్వేణ విశుధ్యతి॥

తా॥ జ్ఞాత్యాశౌచమునకు నడుమఁ దనభార్య పోయినయెడఁ దన్మరణము మొదలుకొని ౧౦ దినము లాశౌచము. పూర్వాశౌచముతో శుద్ధి కలుగదు.

౦చ— శ్లో॥ పత్యౌ మృతే తు భార్యాయా ఏవమేవ హి వేదఘం।
పుత్త్రస్య మరణే చాఽపి హ్యఘం పూర్వ వదీరితమ్॥

తా॥ పతిమరణమునకు భార్యకును నిట్లే యాచరింపవలయును. పుత్త్రమరణమునకుఁ గూడఁ బూర్వమునందలి యాశౌచము. ఈమూఁడువిషయములలోఁ బూర్వాశౌచముతోఁ బరిశుద్ధి కలుగదు.

గ్రామాశౌచమ్.

యావద్గ్రామస్య మధ్యేతు శవస్తిష్ఠత్యసంస్కృతః॥
తావద్గ్రామస్య చాశౌచం తదా హోమజపాదికమ్।
నిత్యం నైమిత్తికం వా స్వాధ్యాయనాది వివర్జయేత్॥

[illegible]

[illegible] శాస్త్రము [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] ధర్మశాస్త్రములను [illegible].

శ్లో॥ ఆబ్దికం వైశ్వదేవాద్యం యథావిధి సమాపయేత్ ।

అటుగాక బ్రాహ్మణులం గూడి వైశ్వదేవాదులు మొదలు యథావిధిగా చేసి యే తీర్చవలయును.

స్ఫోటకోద్వ్యంధావిమరణము.

విశ్వములో నైనను స్ఫోటకవ్యాధి [illegible] [illegible] [illegible] [illegible]. ఆ ప్రేతకు దహనము చేసి [illegible] [illegible] [illegible] [illegible] [illegible] పిమ్మట, ఆ ప్రేతకు జరుపవలసిన శ్రాద్ధాదికము [illegible] [illegible] గాని, [illegible] [illegible] గాని దినము లెక్కించి పిమ్మట శ్రాద్ధము జరుపవలయును అట్లైన [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible], [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible], [illegible] [illegible] చేసి పిమ్మట [illegible] ప్రేతకు [illegible] జరుపవలయును.

[illegible] [illegible]యము.

భర్తృసహ భార్య [illegible] అయినప్పుడు [illegible] [illegible] [illegible] [illegible] దహనసంస్కారములు తప్పిపోయిన, ఆశౌచములు తీరి చేయవలయును. దశాహాంతము జరిగినప్పుడు [illegible] అన్యశ్రాద్ధము [illegible] [illegible] [illegible] దశాది శ్రాద్ధములు జరుపవలెను. [illegible] ప్రత్యాబ్దికము సంభవించినప్పుడు కూడ అయిన దినమందే జరుపవలయును. మాతృప్రేతశ్రాద్ధ మధ్యమున పితాప్రత్యాబ్దికము సంభవించినచో [illegible] దినమందే జరుపవలెను. ప్రేతకు జరుపవలసిన వృషోత్సవము అన్యశ్రాద్ధము చేసి పిమ్మట [illegible] చేసి పితాప్రత్యాబ్దికశ్రాద్ధము చేసి పిమ్మట ప్రేతకొఱకు చేయవలసిన షోడశశ్రాద్ధము చేయవలయును. పితృప్రేత శ్రాద్ధమధ్యమున మాతృప్రత్యాబ్దికము వచ్చిన అన్యాదిషోడశ శ్రాద్ధములు చేసి ప్రత్యాబ్దికము పెట్టవలెను. విధవలైన భార్యలు పితృ మాతృ ప్రేత శ్రాద్ధములు సపిండీకరణములను ఏకముగా చేసి పిమ్మట మాసికాది శ్రాద్ధములు వేరు వేరుగా జరుపవలయును. భార్యాద్వయములో అపుత్రవంతురాలైన భార్య మృతినొందిన మిగుల

[illegible]

[illegible] సవరించి సంస్కరణము చేయబడెను. పత్రికా [illegible] కూడ [illegible] యుండెనుగాన కృష్ణ పత్రికా సంపాదకునిచే సవరించి సంస్కరణము చేయబడెను. అప్పుడు [illegible] పండితుడు కృష్ణ పత్రికా [illegible] పండితునితో చేరికయు చేసెను. కలదు. [illegible] శాస్త్రి [illegible] కృతికి [illegible] వ్రాసెను.

ఇతి శ్రీ: [illegible]

సమాప్తః.

విజ్ఞప్తి

ఆర్యా,

[illegible]

[illegible] శ్రీ [illegible] చందనము చేయుచున్నాను.

ఇట్లు

[illegible] శాస్త్రి

శ్లో॥ [illegible] ।
లక్ష్మీ [illegible] శాస్త్రి [illegible] సత్పుత్రః ॥
[illegible] ।
[illegible] శాస్త్రం [illegible] నామ ।
[illegible] ।
[illegible] మాదరాత్ ॥

సమాప్తశ్చాయం గ్రంథః.

—:0:—